


# మన దునియా

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం


రిపోర్టర్లు కావలెను
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న మన దునియా మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాలు, మండలాలు మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేయుటకు అవకాశం కల్పిస్తుంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9490056011,9603969335



సంపుటి : 3 | సంచిక : 252 | మార్చ్ 31 మంగళవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-


# మా భూమిలో ఏర్పాటుచేసిన బోర్డును తక్షణమే తొలగించండి




To:
The Honorable District Collector,
Ranga Reddy District,
Kongarakalan.

Date:- 28-03-2026

Respected Sir

Subject:- Application seeking orders to the Commissioner, Shadnagar Municipality to remove the board erected in my plots in Sy.Nos. 25 and 28 of Faruqnagar Village – Requested – Regarding.

<><><>

I, Md. Arshad S/o Md. Afzal, R/o H.No.18-397/94, CSK Enclave, Shadnagar town, Faruqnagar Mandal, Rangareddy District respectfully submits that, Yeddula Swamy Bhupal and Muzawar Maqbul Basha were purchased the land in Sy.Nos.28/EE (3-27), 28/U and 28/UU (7-13), 28 (3-20), 28/E (01-00), 25/A and 28/E (02-00) totally admeasuring Ac.17-20 Guntas situated in the limits of Faruqnagar Revenue Village, Shadnagar town, Faruqnagar Mandal, Rangreddy District though Regd. Sale deed Nos.194/200, 2793/1999, 1858/2000, 1993/2000 and 3564/1999.

It is submitted that Yeddula Swamy Bhupal Reddy, Muzawar Sharifa Bee, Muzawar Mustaq Basha and Masood Basha executed a registered General Power of Attorney vide document No.26/2026, Dt.10-02-2026 in favour of myself and Mohd.Khaja Pasha appointing ourselves as their lawful attorney.

It is pertinent to submit here that, recently the Commissioner Shadnagar Municipality erroneously erected a Board at the above land stating that, the area of the above land is "Municipal Land". In fact the above said open land in Sy.Nos.25 and 28 of Faruqnagar Village is not at all assigned land or Government land or Municipal land. I have obtained the information from the Commissioner, Shadnagar Municipality under RTI Act 2005 vide Lr.No.G1/RTI/433/2026, Dt.28-03-2026 in which the Commissioner, Shadnagar Municipality in which the said authority declared that, the Shadnagar Municipality have no land in Sy.No. 25 & 28.

- జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన మహమ్మద్ అర్షద్
- షాద్ నగర్ శ్రీ వెంకటేశ్వర కాలనీకి ప్రభుత్వ పార్క్ స్థలం లేదు
- స్థలంలో మున్సిపల్ కమిషనర్ కార్యాలయం పాతిన బోర్డులు తొలగించేలా చర్యలు తీసుకోండి
- సర్వేనెంబర్ 25, 28లలో ప్రకారం లేఅవుట్ రికార్డులు లేనట్లు సమాచార చట్టం ద్వారా వెల్లడి

## ఏపీలో ముగిసిన మావోయిస్టుల కథ!

ఎన్‌కౌంటర్లు, లొంగుబాట్లతో ఉనికి కోల్పోయిన పార్టీ

మిగిలిన ఒకే ఒక్కడు చెల్లూరి నారాయణరావు

నేడు దళంతో సహా డీజీపీ ముందు లొంగుబాటు

**మన దునియా,ఆంధ్రప్రదేశ్:మార్చి 30**

మావోయిస్టు రహిత భారత్ కోసం కేంద్రం ప్రారంభించిన 'ఆపరేషన్ కగార్' లక్ష్యాన్ని ఏపీ చేరుకుంది. మావోయిస్టు కేంద్ర



## రూ.404 కోట్ల ఆస్తులు, ఖరీదైన కార్లు: అఫిడవిట్‌లో పేర్కొన్న విజయ్

రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన సినీ నటుడు, టీవీకే అధ్యక్షుడు విజయ్ ఎన్నికల అఫిడవిట్‌లో తన ఆస్తులను రూ.404.58 కోట్లుగా చూపించారు. అఫిడవిట్ ప్రకారం ఆయన ఆస్తులు మొత్తం




## సొరచేపలకు ఆహారంగా వేస్తాం... అమెరికాకు ఇరాన్ వార్నింగ్

**మన దునియా,ఇంటర్నేషనల్ డెస్క్:మార్చి 30**



పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత తీవ్రమవుతున్నాయి. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా యుద్ధం ప్రారంభించి నెల రోజులు గడిచిన నేపథ్యంలో, ఇరాన్ తాజాగా అమెరికాకు తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేసింది. పర్షియన్ గల్ఫ్‌లోకి అమెరికా సైన్యాన్ని పంపితే, వారు 'సొరచేపలకు ఆహారంగా' మారతారని ఇరాన్ సైన్యం స్పష్టం చేసింది. ఈ అవకాశం కోసం తమ సైనికులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్నారని పేర్కొంది. ఇరాన్ సైన్యం నిన్న

## మనీ కూపన్స్ తమిళ రాజకీయాల్లో కొత్త స్కీమ్

మన దునియా,తమిళనాడు: మార్చి 30

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల కురుక్షేత్రంలో 'మేనిఫెస్టో'ల యుద్ధం తారస్థాయికి చేరింది. ఆదివారం ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ విడుదల చేసిన డీఎంకే మేనిఫెస్టో, ప్రత్యర్థుల ఎత్తుగడలకు ఏమాత్రం తలొగ్గకుండా తన ద్రవిడ మోడల్ నమ్మకాన్నే ప్రతిఫలించింది. అన్నాడీఎంకే ఉచితాల వర్షం కురిపించినా, విజయ్ తన టీవీకే ద్వారా కొత్త ఆశలు రేపినా.. స్టాలిన్ మాత్రం తనదైన శైలిలో, అదనపు ఆకర్షణల కంటే ఆచరణాత్మక పాలనకే మొగ్గు చూపారు.

స్టాలిన్ సూపర్ స్టార్ మేనిఫెస్టో



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## సొరచేపలకు ఆహారంగా వేస్తాం... అమెరికాకు ఇరాన్ వార్నింగ్

**(మొదటి పేజీ తరువాయి)**

విడుదల చేసిన ఒక వీడియో ప్రకటనలో, ఆ దేశ ప్రధాన కమాండ్ ప్రతినిధి బ్రిగేడియర్ జనరల్ ఇబ్రాహీం జోల్ఫఘారి ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను 'ఇజ్రాయెల్ నాయకత్వానికి బానిస' అని, 'ప్రపంచంలోనే అత్యంత అసత్యాలు పలికే అధ్యక్షుడు' అని అభివర్ణించారు. ఆయన నిర్ణయాల్లో స్థిరత్వం లేదని, ఒక క్షణం చర్చలంటూనే మరుక్షణం యుద్ధానికి సిద్ధమవుతారని విమర్శించారు. జెఫ్రీ ఎప్‌స్టిన్ కేసుకు సంబంధించిన పాత సంబంధాల కారణంగా ట్రంప్‌పై ఇజ్రాయెల్ గూఢచారి సంస్థ మోసాద్ ఒత్తిడి తెస్తోందని ఆరోపించారు.మరోవైపు, ఇరాన్‌లోని ఖార్గ్ దీవి, హార్మూజ్ జలసంధి సమీపంలో భూతల దాడులకు అమెరికా సిద్ధమవుతోందంటూ పలు నివేదికలు వస్తున్నాయి. దీనికోసం భారీ ఎత్తున సైన్యాన్ని వ్యూహాత్మక ప్రాంతాలకు తరలిస్తున్నట్లు సమాచారం. ఈ పరిణామాలపై ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బాగేర్ ఘలీబాఫ్ కూడా స్పందించారు. అమెరికాను ఎదుర్కొనేందుకు తమ సైన్యం సిద్ధంగా ఉందని ప్రకటించారు. భూతల దాడికి ప్రయత్నిస్తే అమెరికాకు ఘోర పరాజయం తప్పదని ఇరాన్ పునరుద్ఘాటించింది.


## రూ.404 కోట్ల ఆస్తులు, ఖరీదైన కార్లు: అఫిడవిట్‌లో పేర్కొన్న విజయ్

**(మొదటి పేజీ తరువాయి)**

రూ. 4,04,58,57,196గా ఉంది. బ్యాంకు డిపాజిట్లు, పెట్టుబడులు, వాహనాలు, ఇతర చరాస్తులతో సహా ఆయన ఆర్థిక వివరాలను ఈ అఫిడవిట్‌లో వివరంగా పొందుపరిచారు.తన వద్ద నగదు రూపంలో రూ.2 లక్షలు, భార్య సంగీత వద్ద రూ.1 లక్ష ఉన్నట్లు ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. వివిధ బ్యాంకుల్లో సేవింగ్స్, ఫిక్స్డ్ డిపాజిట్ల రూపంలో రూ.388 కోట్లు ఉన్నట్లు తెలిపారు. తన వద్ద బీఎండబ్ల్యూ 530, బీఎండబ్ల్యూ ఐ7, టయోటా లెక్సస్ 350, టయోటా వెల్‌ఫైర్ వంటి ఖరీదైన కార్లతో పాటు ఇతర ఆటోమొబైల్స్, ద్విచక్ర వాహనాలు కూడా ఉన్నాయని పొందుపరిచారు. వాహనాల మొత్తం విలువ రూ.14.35 కోట్లుగా పేర్కొన్నారు.తన వద్ద 883 గ్రాముల బంగారం, దాని విలువ రూ.1.20 కోట్లు ఉంటుందని వెల్లడించారు. రూ.15 లక్షల విలువైన వెండి వస్తువులు ఉన్నట్లు వెల్లడించారు. తనవద్ద ఉన్న స్థిరాస్తుల్లో తాను కొన్నవాటితో పాటు, వారసత్వంగా వచ్చినవి కూడా ఉన్నాయని వెల్లడించారు. స్వయం ఉపాధి, వడ్డీ, ఆస్తుల నుంచి వచ్చే అద్దె తన ప్రధాన ఆదాయవనరు అని పేర్కొన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 184.53 కోట్ల ఆదాయం ఆర్జించినట్లు విజయ్ పేర్కొన్నారు.

## నక్సలిజం దాదాపు అంతమైంది: లోక్ సభలో అమిత్ షా ప్రకటన

నక్సలిజం దాదాపు అంతమైందని కేంద్రమంత్రి అమిత్ షా తెలిపారు. ఆయుధాలు పట్టుకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని నక్సలిజాన్ని సమర్థించేవాళ్లు తెలుసుకోవాలని హితవు పలికారు. ఆపరేషన్ కగార్, నక్సలిజం నిర్మూలన చర్యలపై ఆయన లోక్‌సభలో మాట్లాడుతూ, మావోయిస్టులకు ఒకప్పుడు కంచుకోటగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌లో నక్సలిజం దాదాపు అంతమైందని తెలిపారు.సమాజంలో అన్యాయాలకు పరిష్కార మార్గాలు రాజ్యాంగంలో ఉన్నాయని తెలిపారు. ఆయుధాలు పట్టడం సరైన చర్య కాదని ఆయన పేర్కొన్నారు. చర్చల ద్వారా సమస్యలు పరిష్కారమవుతాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సుదీర్ఘ కాలం అధికారంలో ఉన్నా, ఆదివాసీల జీవితాల్లో ఎలాంటి మార్పు రాలేదని విమర్శించారు. ఎన్డీయే వచ్చాక గిరిజనుల జీవితాల్లో మార్పులు వచ్చాయని అన్నారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో ఎందుకు అభివృద్ధి జరగలేదో చెప్పాలని నిలదీశారు.నక్సలిజం పేదరికం వల్ల విస్తరించలేదని అమిత్ షా పేర్కొన్నారు. మావోయిస్టులు పలు ప్రాంతాల్లో సమాంతర ప్రభుత్వాన్ని నడిపారని, అభివృద్ధి పనులను అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను ఓటు వేయకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. మావోయిస్టులతో చర్చలు జరపాలని కొందరు కోరుతున్నారని, కానీ వారి హింసకు బలైన వారి గురించి మాట్లాడటం లేదని విమర్శించారు.నక్సలిజాన్ని దెబ్బతీసిన ఘనత ప్రధానంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బలగాలకే దక్కుతుందని అన్నారు. "సమస్యలను ఆయుధాల ద్వారా కాదు, చర్చల ద్వారానే పరిష్కరించగలం" అని ఆయన పిలుపునిచ్చారు. అయితే ఆయుధాలు విడిచిపెట్టిన వారితో మాత్రమే చర్చలు జరుపుతామని స్పష్టం చేశారు. బస్తర్‌లోని ఆదీవాసీలకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలను అందిస్తోందని అన్నారు.ఇది మోదీ ప్రభుత్వమని, ఆయుధాలు పట్టుకుంటామంటే కుదరదని స్పష్టం చేశారు. ఆదివాసీల అభివద్ధి జరగలేదని కాంగ్రెస్ నాయకులు అంటున్నారని, కానీ 60 ఏళ్లు వారే పాలించారని గుర్తించాలని ఎద్దేవా చేశారు. ఇప్పుడు తమపై నిందలు మోపే ప్రయత్నం సరికాదని అన్నారు. ఏడాది కాలంలో 706 మంది మావోయిస్టులు మృతి చెందారని, 4800 మంది లొంగిపోయారని అమిత్ షా ప్రకటించారు.



## మనీ కూపన్స్ తమిళ రాజకీయాల్లో కొత్త స్కీమ్

డీఎంకే మేనిఫెస్టోను సూపర్ స్టార్ గా అభివర్ణించిన స్టాలిన్, ప్రత్యర్థుల ఉచితాలకు దీటుగా తనదైన శైలిలో ఇల్లత్తరసి అనే పథకాన్ని ప్రకటించారు ఆదాయ పన్ను పరిధిలోకి రాని గృహిణులకు ఏకంగా రూ.8,000 విలువైన కూపన్ అందజేస్తామని, దీనితో వారికి నచ్చిన వాషింగ్ మెషీన్, టీవీ లేదా ఫ్రిజ్ వంటి ఎలక్ట్రానిక్ వస్తువులను కొనుగోలు చేసుకోవచ్చని వెల్లడించారు. అలాగే కలైంజ్ఞర్ మహిళా హక్కు పథకం కింద ఇస్తున్న నగదును ?1,000 నుండి 2,000కు పెంచుతున్నట్లు ప్రకటించారు. ప్రత్యర్థి పార్టీలు తన పాత పథకాలనే ప్రాతిపదికగా తీసుకుని పోటీ పడుతుండటంతో, తాను పెద్దగా పంథా మార్చుకోవాల్సిన అవసరం లేదని స్టాలిన్ బలంగా నమ్ముతున్నారు.

**ఫ్రిజ్ వర్సెస్ కూపన్**

అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి తన మేనిఫెస్టోలో ఉచిత రిఫ్రిజిరేటర్లు, ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు రూ.2,000 చొప్పున ఆర్థిక సాయం వంటి భారీ హామీలు గుప్పించారు. అయితే, స్టాలిన్ దీనికి భిన్నంగా ఎంపిక చేసుకునే అవకాశాన్ని లబ్ధిదారులకే వదిలేశారు. ప్రభుత్వం నేరుగా వస్తువులు ఇచ్చే కంటే, ప్రజలే తమకు నచ్చిన వస్తువును కొనుగోలు చేసుకునే వెసులుబాటు కల్పించడం ద్వారా అవినీతికి తావులేకుండా చేయవచ్చని స్టాలిన్ భావిస్తున్నారు. అన్నాడీఎంకే ఉచితాల హోరును చూసి ఆయన ఏమాత్రం ఆందోళన చెందకుండా, తన పాత పథకాలనే స్కేల్-అప్ చేయడం ఆయన ధీమాకు నిదర్శనం.

**టీవీకే గాలం.. స్టాలిన్ కు సవాల్?**

సినీ నటుడు విజయ్ తన తమిళగ వెట్రి కళగం మేనిఫెస్టోలో నిరుద్యోగ భృతి , డ్రగ్-ఫ్రీ స్టేట్ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇచ్చారు. కొత్త ఓటర్లు, యువతను ఆకట్టుకోవడమే లక్ష్యంగా విజయ్ అడుగులు వేస్తుంటే, స్టాలిన్ మాత్రం నాన్ ముదల్వన్ పథకం ద్వారా ఇప్పటికే 5 లక్షల మంది యువతకు శిక్షణ, నెలకు 1,500 స్టైపెండ్ ఇస్తున్నామని గుర్తు చేస్తున్నారు. కొత్త పార్టీల రాకతో ఓట్లు చీలిపోయినా, తన డెలివరీ సిస్టమ్ బలంగా ఉండటంతో విజయం తనదేనని స్టాలిన్ ఫిక్స్ అయ్యారు.తమిళనాడు చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేశామని, ప్రజల మద్దతుతో ఏడవసారి ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని స్టాలిన్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యర్థులు తనను అనుకరిస్తున్నారే తప్ప కొత్తగా ఏమీ చేయడం లేదన్నది ఆయన విశ్లేషణ. ఏప్రిల్ 23న జరగనున్న పోలింగ్‌లో ఈ మేనిఫెస్టోల యుద్ధం ఎవరిని సింహాసనంపై కూర్చోబెడుతుందో చూడాలి.

## ఏపీలో ముగిసిన మావోయిస్టుల కథ!

**(మొదటి పేజీ తరువాయి)**

కమిటీలో ఏపీ నుంచి మిగిలిన ఒకే ఒక్కడు చెల్లూరి నారాయణరావు కూడా లొంగిపోయేందుకు రంగం సిద్ధమైంది. మావోయిస్టు పార్టీ కీలక నాయకుల్లో చాలావరకూ ఇప్పటికే తెలంగాణ పోలీసుల ముందు లొంగిపోవడంతో శ్రీకాకుళం జిల్లాకు చెందిన నారాయణరావు ఏపీ పోలీసులకు టచ్‌లోకి వచ్చారు. సంప్రదింపుల అనంతరం సోమవారం తన దళంతో సహా డీజీపీ ముందు లొంగిపోనున్నారు. దీంతో 1980 నుంచి మావోయిస్టు పార్టీకి పెద్ద దిక్కులా వ్యవహరించిన ఏపీ నాయకత్వం ఇక చరిత్ర పుటల్లోకి చేరబోతోంది.

**నక్సలైట్ల నుంచి మావోయిస్టుల వరకూ...**

నక్సల్ బరిలో పుట్టిన విప్లవ పార్టీలో సభ్యుల్ని నక్సలైట్లుగా పిలిచేవారు. ఆ తర్వాత పీపుల్స్ వార్ గ్రూపుగా కొండపల్లి సీతారామయ్య నాయకత్వంలో దేశంలోని పలు రాష్ట్రాలకు విస్తరించింది. ఉమ్మడి ఏపీ లో బలంగా ఉన్న మావోయిస్టులను అణచి వేసేందుకు గ్రేహౌండ్స్ ద ళాన్ని ఏర్పాటుచేసిన రాష్ట్ర పోలీసు శాఖ దేశంలోని పలు రాష్ట్రాల పోలీసులకు శిక్షణ సహకారం అందించింది. రాష్ట్ర విభజన తర్వాత గతేడాది నవంబరు మూడో వారంలో హిడ్మా ఎన్‌కౌంటర్‌తో సత్తా చాటింది. రాష్ట్రంలో ఒకప్పుడు మంత్రులు, ఐపీఎస్ అధికారుల్ని సైతం కాల్చి చంపిన మావోయిస్టులు తుపాకీ రాజ్యం స్థాపిస్తామని ప్రభుత్వాలకు సవాలు విసిరారు. తమ ఉనికి కోసం ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తూ ప్రజా ప్రతినిధులపై దాడులు చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సవాలు విసిచారు. 2003లో సీఎం చంద్రంబాబుపై అలిపిరి వద్ద దాడి చేసిన మావోయిస్టులను కాంగ్రెస్ ప్రభుత్వం చర్చలకు పిలిచింది. తమ పార్టీకి అదే పెద్ద శాపమని మావోయిస్టులు గతంలో పేర్కొన్నారు. 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాదుల నుంచి దండకారణ్యంలో మావోస్టుల వరకూ అంతం చేయడమే లక్ష్యంగా పెట్టుకుని ప్రణాళికా బద్ధంగా శ్రమించింది. ఈ నెల 31లోపు దేశంలో మావోయిస్టులు లేకుండా చేస్తామని ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా పలుమార్లు ప్రకటించారు. అందుకు అనుగుణంగా ఆ పార్టీని చావుదెబ్బ తీశారు. ఈ క్రమంలో కేంద్రం విధించిన గడువు నాటికి ఏపీలో మావోయిస్టు నాయకత్వం తుడిచిపెట్టుకు పోయిందని ఏపీ పోలీసులు ప్రకటించనున్నారు.


## మా భూమిలో ఏర్పాటుచేసిన బోర్డును తక్షణమే తొలగించండి

**మన దునియా,షాద్ నగర్: మార్చి 30**

మాకు సంబంధించిన స్థలంలో మున్సిపల్ కార్యాలయం తరఫున బోర్డు పాతడం చట్ట విరుద్ధమని దీనిని వెంటనే తొలగించేలా షాద్ నగర్ మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు జరిచేయాలని తమకు న్యాయం చేయాలని ఉపాధితులు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని సంప్రదించాడు. షాద్ నగర్ పట్టణ మున్సిపాలిటీ లోని సర్వేనెంబర్ 25, 28 లలో లేఅవుట్ అనుమతి లేదని సమాచార హక్కు చట్టం ద్వారా బాధితుడు జవాబు పొందడంతో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని సంప్రదించాడు. పట్టణానికి చెందిన మహమ్మద్ అర్షద్ ఈ సందర్భంగా చట్ట ప్రకారం తనకు న్యాయం చేయాలని కోరుతున్నాడు. ఇటీవల పట్టణంలో ఫరూక్ నగర్ నాగులపల్లి రోడ్ లో ఉన్న శ్రీ వెంకటేశ్వర వెంచర్ లో స్థలం చదును చేసిన నేపథ్యంలో మీడియా ఇది పార్కు స్థలమని వెంచర్ కు సంబంధించిన స్థలమని ఇంటి స్థలాల యజమానులు మున్సిపాలిటీకి ఫిర్యాదు చేశారు. దీంతో మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి స్పందించి సదరు స్థలంలో కార్యాలయ తరపున ఈ స్థలం మున్సిపాలిటీ దేనని బోర్డును పాతారు. దీంతో బాధితుడు స్థానిక మున్సిపాలిటీలో మార్చి 28న సమాచార హక్కు చట్టం కింద లేఖ సంఖ్య జీ1 / ఆర్టిఐ/433/2026 ప్రకారం జవాబు పొందారు. ఇందులో సంధించిన ప్రశ్నలలో 25 మరియు 28 సర్వే నెంబర్లలో లేఅవుట్ లేదని సమాధానం ఇచ్చారు. అదేవిధంగా గతంలో లేఅవుట్ కోసం దరఖాస్తు చేసుకున్నారా? దీనికి సంబంధించిన ఏవైనా రికార్డులు ఉన్నాయని ప్రశ్నించగా అవి ఏమీ లేవని సమాధానం లభించింది. సంబంధిత సర్వే నెంబర్లలో 10 శాతం భూమి కానీ రోడ్డు కానీ మున్సిపాలిటీ పేరు లేదా గ్రామ పంచాయతీ పేరు రిజిస్ట్రేషన్ అయ్యిందా అని కోరగా కార్యాలయంలో రికార్డులలో కోరిన సమాచారం లేదని జవాబు లభించింది. దీంతో బాధితుడు మహమ్మద్ హర్షద్ అదే రోజు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈ అంశంపై దరఖాస్తు చేసుకున్నాడు.

**కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన అంశాలలో..**

యెద్దుల స్వర్ణ భూపాల్ మరియు ముజావర్ మక్బుల్ బాషాలు సర్వేనెంబర్ 28 ఈఈ 3.27 ఎకరాలలో భూమిని కొనుగోలు చేసారు. మరియు 28యుమరియు 38యుయు లలో 7 ఎకరాల 13 గుంటలు, 28/ఈ(01-00), 25/ఎ మరియు 28/ఈ (02-00) ఎసి.17-20 గుంతలను పూర్తిగా అడ్మిషన్‌గా ఉంది. ఫరూఖ్‌నగర్ రెవెన్యూ గ్రామం, షాద్‌నగర్ పట్టణం, ఫరూఖ్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లాలో రిజిస్టర్ అయినప్పటికీ. సేల్ డీడ్ నెం.194/200, 2793/1999. 1858/2000, 1993/2000 మరియు 3564/1999. యెద్దుల స్వామి భూపాల్ రెడ్డి, ముజవర్ షరీఫా బీ, ముజవర్ ముస్తాఖ్ బాషా మరియు మసూద్ బాషా, దస్తావేజు నెం. 26/2026, తేది. 10-02-2026 ద్వారా, నన్ను మరియు మహ్మద్ ఖాజా పాషాను వారి చట్టబద్ధమైన అటార్నీగా నియమిస్తూ, మాకు అనుకూలంగా ఒక రిజిస్టర్డ్ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీని అమలు చేశారని కలెక్టర్ కార్యాలయంలో విన్నవించడమైనది. ఇక్కడ తెలియజేయవలసిన విషయం ఏమిటంటే, ఇటీవల షాద్‌నగర్ మున్సిపాలిటీ కమిషనర్ పైన పేర్కొన్న భూమి "మున్సిపల్ భూమి" అని పేర్కొంటూ, ఆ భూమి వద్ద పొరపాటున ఒక బోర్డును ఏర్పాటు చేశారనీ, వాస్తవానికి, ఫరూఖ్‌నగర్ గ్రామంలోని సర్వే నంబర్లు 25 మరియు 28లో ఉన్న పైన పేర్కొన్న ఖాళీ స్థలం అస్సలు కేటాయించబడిన భూమి కాదు, ప్రభుత్వ భూమి కాదు, లేదా మున్సిపల్ భూమి కూడా కాదు. నేను ఈ సమాచారాన్ని ఆర్టీఐ చట్టం 2005 క్రింద, లెటర్ నెం. జి1/ఆర్టి×/433/2026, తేది 28-03-2026 ద్వారా షాద్‌నగర్ మున్సిపాలిటీ కమిషనర్ నుండి పొందాను. అందులో, సర్వే నంబర్లు 25 డ 28లో షాద్‌నగర్ మున్సిపాలిటీకి ఎటువంటి భూమి లేదని సదరు అధికారి పేర్కొన్నట్లు కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన పత్రంలో పేర్కొన్నారు..



2

But without having any sort of right over the above land, the Commissioner, Shadnagar Municipality erroneously and by taking law into own hands have forcibly erected a board in the above land with an allegation that the land of the above plots if "Municipal Land". Upon finding the said board in our land, we approached the said authority and questioned about the authenticity to erect such board in our private property. In turn the said authority replied that, under the influence only the board has been erected and have no further information with the office in this regard. Hence we requested the authority to remove the board from our land with immediate effect, but the results are in vain as on today.

It is therefore prayed that your authority may be pleased to enquire into the matter and pass directions to the concerned for removal of the board erected in our land with immediate effect and thereby render justice.

Thanking you sir,

Yours faithfully

(Md. Arshad)

Copy submitted to :

1] The CDMA, Hyderabad.
2] Commissioner, Shadnagar Municipality

MUNICIPAL COUNCIL INWARD ... AGAR MUNICIPALITY

మన దునియా
RNI Number
మన అక్షరం - మన ప్రపంచం



# చిన్నారి చికిత్సకు అండగా నిలిచిన బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్





**మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రజా నాయకుడు.**

**ఖానాపూర్ ఆర్సి మన దునియా (ప్రతినిధి శరత్) మార్చ్ :30.**

కడెం మండలం ధర్మాజీ పేట్ గ్రామ వాస్తవ్యులు కదారి శివకుమార్, శిరీష దంపతులు ప్రస్తుతం ఖానాపూర్ పట్టణంలోని శాంతి నగర్‌లో నివాసం ఉంటున్నారు. వీరి రెండేళ్ల కుమారుడు కాదారి బన్నీ కొంతకాలంగా తీవ్రమైన మూత్ర సంబంధిత సమస్యతో బాధపడుతూ ఉండగా కుటుంబం తీవ్ర ఆందోళనకు గురైంది. చిన్నారి ఆరోగ్యం క్షీణించడంతో చికిత్స కోసం సహాయం అందించాలని ఇటీవలే జరిగిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ కి పరిస్థితిని వివరించారు. ఎన్నికల అనంతరం ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ జాన్సన్ నాయక్ వెంటనే స్పందించారు. కుటుంబాన్ని స్వయంగా పరామర్శించి చిన్నారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని అవసరమైన వైద్య సహాయం అందించేందుకు ముందుకొచ్చారు. నిపుణులైన వైద్యులతో సంప్రదింపులు జరిపి బాలుడిని ఆసుపత్రిలో చేర్పించి చికిత్స ప్రారంభించేందుకు సహకరించారు. వైద్య సదుపాయాలు అవసరమైన ఏర్పాట్లు అన్నింటినీ దగ్గరుండి పర్యవేక్షిస్తూ కుటుంబానికి ధైర్యం చెప్పారు. సమయానికి ఆపరేషన్ చేయడంతో చిన్నారి ఆరోగ్యం మెరుగుపడింది. తమ బిడ్డ ప్రాణాపాయం నుంచి బయటపడటానికి కృషి చేసిన జాన్సన్ నాయక్ కి శివకుమార్ శిరీష దంపతులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపి జీవితాంతం రుణపడి ఉంటామని అన్నారు. సమస్య చెప్పగానే స్పందించి మా బిడ్డకు ప్రాణం పోశారు. మా కుటుంబానికి అండగా నిలిచిన జాన్సన్ అన్న సేవలను జీవితాంతం మర్చిపోలేం అని భావోద్వేగంతో తెలిపారు.

# చంద్రబాబు,రేవంత్, పవన్ పవర్ ఫుల్ !

**మన దునియా,హైదరాబాద్: మార్చి 30**



ప్రఖ్యాత జాతీయ దినపత్రిక ఇండియన్ ఎక్స్‌ప్రెస్ తాజాగా ప్రకటించిన ‘ 100: 2026’ అత్యంత శక్తిమంతమైన భారతీయుల జాబితా తెలుగు రాష్ట్రాల రాజకీయ ప్రాధాన్యతను ప్రపంచానికి చాటిచెప్పింది. దేశ గమనాన్ని శాసించగల 100 మంది ప్రముఖులతో రూపొందించిన ఈ జాబితాలో తెలుగు నేతలకు అగ్రతాంబూలం దక్కడం విశేషం. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దేశవ్యాప్తంగా 13వ స్థానంలో నిలిచి, అత్యంత శక్తిమంతమైన తెలుగు నాయకుడిగా తన ఆధిపత్యాన్ని చాటుకున్నారు. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటులో కీలక పాత్ర పోషించడం, ఏపీ పునర్నిర్మాణంలో ఆయన చూపుతున్న చొరవ చంద్రబాబు జాతీయ స్థాయి ఇమేజ్‌ను మరోసారి శిఖరాగ్రానికి తీసుకెళ్లాయి.తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తున్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈ జాబితాలో 25వ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో రాహుల్ గాంధీ తర్వాత అత్యంత ప్రభావశీలుడైన నేతగా రేవంత్ రెడ్డి గుర్తింపు పొందారు. మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ వాద్రా వంటి సీనియర్లను వెనక్కి నెట్టి ఆయన ఈ స్థానాన్ని దక్కించుకోవడం, జాతీయ స్థాయిలో రేవంత్ రెడ్డి నాయకత్వ పటిమకు, పరిపాలనా దక్షతకు నిదర్శనంగా నిలిచింది. దక్షిణాదిలో కాంగ్రెస్ పార్టీకి అత్యంత బలమైన గళంగా ఆయన అవతరించారు.ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేనాని పవన్ కళ్యాణ్ 68వ స్థానంలో నిలిచి తన రాజకీయ బలాన్ని మరోసారి నిరూపించుకున్నారు. కేవలం గ్లామర్ మాత్రమే కాకుండా, క్షేత్రస్థాయిలో ఓట్లను ప్రభావితం చేయగల, విధానపరమైన నిర్ణయాల్లో పాలుపంచుకోగల జాతీయ స్థాయి నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారు. ఇదే క్రమంలో కేంద్ర మంత్రి రామ్ మోహన్ నాయుడు 90వ స్థానంలో నిలవడం, కేంద్ర క్యాబినెట్‌లో తెలుగు రాష్ట్రాలకు చెందిన యువ నాయకత్వ ఎదుగుదలకు సంకేతంగా నిలిచింది. ఒక యువ మంత్రిగా దేశ మౌలిక సదుపాయాల కల్పనలో ఆయన పోషిస్తున్న పాత్ర ఈ గుర్తింపుకు ప్రధాన కారణమైంది.ఈ జాబితాలో అత్యంత ఆశ్చర్యకరమైన , చర్చనీయాంశమైన విషయం ఏమిటంటే.. బీఆర్ఎస్, వైసీపీ అగ్రనేతలు టాప్ 100లో చోటు దక్కించుకోలేకపోవడం. కేసీఆర్ లే,జగన్ మోహన్ రెడ్డి ఈ లిస్టులో లేకపోవడం.. వారి పలుకుబడి భారీగా తగ్గిపోవడానికి సంకేతంగా. అధికారం కోల్పోయిన తర్వాత జాతీయ స్థాయిలో ఆయా పార్టీల ప్రభావం నామమాత్రంగా మారిందని, ప్రస్తుతం తెలుగు రాజకీయాల కేంద్రబిందువు కూటమి ప్రభుత్వం , కాంగ్రెస్ వైపు మళ్లిందని ఈ నివేదిక పరోక్షంగా స్పష్టం చేస్తోంది.

# ప్రభుత్వ విప్ ఆది శీనన్న సేవలు శ్లాఘనీయం

**సీనియర్ కరాటే మాస్టర్ ఎం.ఏ మన్నాన్.**

**మన దునియా,వేములవాడ, మార్చి 30**

వేములవాడ ఒకినావ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ 35వ వార్షికోత్సవం సందర్భంగా ఆ అకాడమీలో కరాటే శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులకు ఆ అకాడమీకి కొన్ని సంవత్సరాలుగా సహాయ సహకారాలు అందిస్తూ కరాటే రంగాన్ని ఎన్నో రకాలుగా ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను ఒకినావ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ 35 వ వార్షికోత్సవం సందర్భంగా అకాడమీ డిస్ట్రిక్ట్ చీఫ్, సీనియర్ కరాటే మాస్టర్,సీనియర్ జర్నలిస్ట్ ఎం.ఏ మన్నాన్ తన బ్లాక్ బెల్ట్ శిష్య బృందంతో కలిసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆది శీనన్న రాజకీయ రంగం లో అగ్ర స్థానం నిలిచి అన్ని వర్గాల ప్రజలకు తన అండదండలు అందిస్తున్నారని ఎనలేని సేవలు చేస్తున్నారని అన్నారు.అదేవిధంగా వారి సహాయ సహకారాలు విద్యార్థుల కరాటే రంగ అభివృద్ధికి వారి యొక్క భవిష్యత్ జీవితానికి ఎంతో ప్రయోజనకరమని మాస్టర్ మన్నాన్ అన్నారు.కరాటే అకాడమీకి విద్యార్థుల భవిష్యత్తుకు ఎల్లవేళలా ఆది శీనన్న సహాయ సహకారాలు ఇలాగే కొనసాగాలని వారు పేర్కొంటూ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు ఇప్పపూల అజయ్, తోట రాజు, కొండ శేఖర్, అన్నారం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, అసిస్టెంట్ పీపీ, బ్లాక్ బెల్ట్ అవధూత రజినీకాంత్, సీనియర్ కరాటే మాస్టర్ కె.వసంత్ కుమార్, కాంగ్రెస్ నాయకులు చిలుక రమేష్, సీనియర్ బ్లాక్ బెల్ట్ గ్రహీతలు రాచకొండ విజయ్, తిరుపతి, దండగుల దేవరాజు, లోలోపు రాజు, శంకర్, కనికరపు రాజశేఖర్, మాన్య తిరుపతి, కావ్య, అబ్దుల్ ఫర్హాన్ అబ్బా సి, సూర్య జై చందర్, తదితరులు ఉన్నారు



## వికారాబాద్ జిల్లా పరిగి మండలంలోని రూప్ సింగ్ తండాలో ఆరు రోజుల క్రితం జరిగిన ఘోర పెట్రోల్ దాడి ఘటనలో తీవ్ర విషాదం నెలకొంది.

**మన దునియా,వికారాబాద్ జిల్లా: మార్చి 30**



ఆస్తి గొడవలతో కన్నతండ్రి, పిన్నతల్లి కుటుంబంపై పెట్రోల్, డీజిల్ పోసి నిప్పంటించిన ఘటనలో గాయపడిన వారిలో ఇద్దరు మృతి చెందారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం కుమారుడు వెంకటేష్ మరణించగా, సాయంత్రం సర్పంచ్ రమణిబాయ్ కూడా ప్రాణాలు విడిచారు.ఆస్తిలో వాటా ఇవ్వలేదన్న కక్షతో పెద్ద భార్య కుమారుడు అనార్ సింగ్ ఈ దారుణానికి ఒడిగట్టాడు. నిందితుడి దాడిలో తీవ్రంగా గాయపడిన తండ్రి, మరో కుమారుడు ప్రస్తుతం మృత్యువుతో పోరాడుతున్నారు. ఈ అమానుష ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, పరారీలో ఉన్న నిందితుడు అనార్ సింగ్ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఆస్తి కోసం కన్నవారిపైనే పెట్రోల్ పోసి తగలబెట్టిన ఈ ఉదంతం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

## ఒక గ్రామం తీసుకున్న నిర్ణయం...ఇప్పుడు మొత్తం జిల్లాకు ఆదర్శంగా మారుతోంది.

**మన దునియా,కోరుట్ల:మార్చి 30**




కోరుట్ల నియోజకవర్గంతో పాటు జిల్లాలోని పలు గ్రామాల్లో ప్రజారోగ్యంపై పంచాయతీలు కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నాయి. అనారోగ్యానికి కారణమవుతున్న అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, ప్లాస్టిక్ వినియోగం, గంజాయి విక్రయం, బహిరంగ మద్యపానం, ధూమపానం వంటి వాటిపై నిషేధాలు విధిస్తున్నారు.సంగెం గ్రామంలో క్యాన్సర్ కేసులు పెరగడంతో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించారు. నిబంధనలు అతిక్రమిస్తే రూ.5 వేల వరకు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఆలయాలు, శుభకార్యాల్లో ప్లాస్టిక్ బదులు స్టీల్, ఆకుల పళ్లెలను వినియోగించేలా నిర్ణయించారు.కథలాపూర్ మండలంలో గంజాయి విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. గంజాయి అమ్మితే రూ.20 వేల జరిమానా విధించడమే కాకుండా, సమాచారం ఇచ్చిన వారికి రూ.5 వేల బహుమతి ప్రకటించారు.అయిలాపూర్ గ్రామంలో బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం, ధూమపానం, మల విసర్జనపై పూర్తిగా నిషేధం విధించారు. ప్రజలు తిరిగే ప్రదేశాల్లో ప్లాస్టిక్, గాజు సీసాలు పడేయొద్దని కఠిన ఆదేశాలు జారీ చేశారు.ఇక కొన్ని గ్రామాల్లో ఐస్క్రీమ్ బండ్లకే నో ఎంట్రీ చెప్పారు. కల్తీ ఆహారం వల్ల పిల్లలు అనారోగ్యం పాలవుతున్నారని గుర్తించి ఈ నిర్ణయం తీసుకున్నారు. చివరికి ఒక స్పష్టమైన సందేశం ఆరోగ్యం కోసం కఠిన నిర్ణయాలు తీసుకుంటేనే గ్రామం మారుతుంది.

## ప్రియురాలిని ముక్కలు చేసి ఫ్రిజ్‌లో పెట్టిన కిరాతకుడు: విశాఖలో ఒళ్లు గగుర్పొడిచే ఘోరం!

**మన దునియా,విశాఖపట్నం: మార్చి 30**



విశాఖపట్నం: మనుషుల్లో మానవత్వం మంటగలిసిపోతోంది. నమ్మిన పాపానికి ఒక నిండు ప్రాణం బలైపోయింది. విశాఖలోని ఎల్వీ నగర్ పరిధిలో జరిగిన ఒక దారుణ ఘటన ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం సృష్టిస్తోంది. ప్రేమ పేరుతో దగ్గరై, అదే ప్రేమను ముక్కలు ముక్కలు చేసి ఫ్రిజ్‌లో దాచిన ఒక కిరాతకుడి ఉదంతం కన్నీళ్లు తెప్పిస్తోంది.

**అసలేం జరిగింది?**

నేవీ టెక్నీషియన్‌గా పనిచేస్తున్న రవీంద్ర (35) అనే వ్యక్తికి, మౌనిక (29) అనే యువతికి మధ్య పరిచయం ఏర్పడింది. అయితే, రవీంద్ర భార్య పుట్టింటికి వెళ్లిన సమయాన్ని ఆసరాగా చేసుకుని, మౌనికను తన ప్లాట్‌కు పిలిపించాడు. ఆదివారం రాత్రి ఇద్దరి మధ్య ఏదో విషయంలో గొడవ జరగడంతో, ఆవేశం కట్టలు తెంచుకున్న రవీంద్ర.. మౌనికను అతి దారుణంగా హత్య చేశాడు.

**గుండె కరిగే విషాదం..**

అక్కడితో ఆ రాక్షసుడి పైశాచికత్వం ఆగలేదు. మృతదేహం ఎక్కడ బయటపడుతుందో అన్న భయంతో ఆమె శరీరాన్ని ముక్కలు ముక్కలుగా కోసి, ఫ్రిజ్‌లో దాచిపెట్టాడు. ఒకప్పుడు ప్రేమగా చూసుకున్న చేతులే, ఆ శరీరాన్ని ముక్కలు చేయడానికి ఎలా ఒడిగట్టాయో తలుచుకుంటేనే హృదయం ద్రవిస్తోంది.

పోలీసుల దర్యాప్తు : నిందితుడు రవీంద్ర స్వయంగా పోలీసు స్టేషన్‌లో లొంగిపోయాడు.

మిస్సయిన ఆనవాళ్లు: మౌనిక తల కనిపించకపోవడంతో పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. అందమైన కలలతో బ్రతకాల్సిన ఒక యువతి, ఇలా అమానుషంగా బలికావడం చూస్తుంటే సమాజం ఎటువైపు వెళ్తోందో అర్థం కావడం లేదు. ఈ ఘటనపై సర్వత్రా నిరసనలు వ్యక్తమవుతున్నాయి.

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

# రాజకీయ వేడి పెంచిన నిరసన

**కమలాపూర్‌లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం -- క్షమాపణ చెప్పాలని యూత్ కాంగ్రెస్ డిమాండ్**



**మన దునియా ప్రతినిధి బచ్చల శ్రీకాంత్ కమలాపూర్**



కమలాపూర్ మండలంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. యూత్ కాంగ్రెస్ నాయకులు హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి,దిష్టిబొమ్మను దహనం చేస్తూ తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో కడియం శ్రీ హరి పై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా కమలాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దూడ శ్రీకాంత్ మాట్లాడుతూ, దళిత శాసనసభ్యుడి పై అవమానకరంగా మాట్లాడటం తీవ్రంగా ఖండనీయమని అన్నారు. వెంటనే క్షమాపణ చెప్పకపోతే కాంగ్రెస్ పార్టీ తరఫున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ హుజూరాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేను తిరగనివ్వమని, ఆయన శాసనసభ సభ్యత్వం రద్దయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ నిరసనతో కమలాపూర్ మండలంలో రాజకీయ చర్చలు వేడెక్కాయి.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ కొండపాక మనీష్, హుజూరాబాద్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ధర్మల శ్రీకాంత్, కమలాపూర్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఉ సెక్రటరీ గాలిబ్ నవీన్ కుమార్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎంబడి తేజ, పుల్ల వెంకటేష్, పాక అనిల్, ఎండి ఆసిఫ్, మిల్కూరి అరవింద్, మొగిలిచర్ల శ్రీనివాస్, మాట్ల రాజేష్, శనిగరపు దినేష్, మాట్ల కళ్యాణ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాట్ల రమేష్, పుల్ల శోభన్, కొండ తిరుపతి, బాషాబోయిన రమేష్, మిట్టపెల్లి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# 4.1 కేజీల గంజాయి పట్టువేత..

**ఒకరి అరెస్ట్ మరో ఎనిమిది మందిపై కేసు నమోదు..**

**మన దునియా,గోల్కొండ:మార్చి 30**




గోల్కొండ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో లంగర్ హౌస్ ప్రాంతాల్లో మహారాష్ట్ర నుంచి గంజాయి దిగుమతి అయిందన్న సమాచారం మేరకు ఎస్టిఎఫ్ ఏ టీం లీడర్ అంజిరెడ్డి సిబ్బంది కలిసి తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో మహమ్మద్ షఫీ(27) అనే యువకుడి వద్ద 4.1 కేజీల గంజాయిని,ఒక స్కూటీ ని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని స్క్రూటీని గంజాయిని గోల్కొండ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించారు.మహారాష్ట్రకు చెందిన సల్మాన్ ఖాన్ వద్ద కిలోకి రూ. పదివేల చొప్పున కొనుగోలు చేసి గల్లీల్లో 10 గ్రాముల గంజాయి పాకెట్ ని రూ. 500 కు అమ్మకాలు జరుపుతూ షఫీ సొమ్ము చేసుకుంటున్నాడు. ఈ కేసులో జాఫర్,, షేక్ అబ్దుల్లా, యాసిన్, సయ్యద్ ఇర్ఫాన్, మహమ్మద్ మోసిన్, జు బేద్, మహమ్మద్ బిన్ అలీ పై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఎస్సీఎఫ్ టీం లీడర్ అంజిరెడ్డి తెలిపారు.

# తెలంగాణలో దంచికొడుతున్న ఎండలు..

# 22 జిల్లాల్లో 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు

**మన దునియా,హైదరాబాద్: మార్చి 30**



రాష్ట్రవ్యాప్తంగా ఎండలు దంచి కొడుతున్నాయి. దీంతో తీవ్రమైన వేడి, ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు.ఈ క్రమంలో హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఒక ప్రకటన విడుదల చేసింది. ఆదివారం 22 జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని పేర్కొన్నది. దీంతో ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసినట్టు తెలిపింది.అత్యధికంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెంలో 41.8 డిగ్రీలు, జగిత్యాలలో 41.6 , మంచిర్యాలలో 41.6, కుమ్రంభీం ఆసిఫాబాద్, పెద్దపల్లిలో 41.5, ములుగు, నిజామాబాద్‌లో 41.4, నల్లగొండలో 41.3 డిగ్రీలుగా నమోదయ్యాయని వెల్లడించింది. మిగతా 11 జిల్లాల్లో 40 డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వివరించింది. మరో నాలుగు రోజులు ఉష్ణోగ్రతలు ఇలానే ఉంటాయని పేర్కొన్నది.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద







**మన దునియా,వరంగల్ జిల్లా:మార్చి 30**

జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు తక్షణమే పరిశీలించి, నిర్ణీత కాలంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని, పారదర్శకంగా మరియు వేగవంతంగా సేవలు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు.ప్రజావాణి కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు సాంకేతికతను వినియోగిస్తూ, తహసీల్దార్లు, ఎంపీడీవోలు మరియు ఇతర సంబంధిత అధికారులతో గూగుల్ మీట్ ద్వారా నేరుగా అనుసంధానం చేసి, ఎల్ఈడి స్క్రీన్ ద్వారా దరఖాస్తుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడే విధానాన్ని అమలు చేశారు. ఈ విధానంతో సంబంధిత అధికారులు సమస్యను వెంటనే అర్థం చేసుకుని, తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకునే అవకాశం కలిగిందని కలెక్టర్ తెలిపారు.అలాగే, నిరక్షరాస్యులైన దరఖాస్తుదారులకు సహాయం అందించేందుకు హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేసి, సీనియర్ సిటిజన్లు మరియు రిటైర్డ్ ఉద్యోగుల సేవలను వినియోగిస్తూ ప్రతి వారం గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన దరఖాస్తుదారుల కోసం ఆరోగ్య పరీక్షల హెల్త్ క్యాంప్‌ను కూడా ఏర్పాటు చేశారు.ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 165 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. అందులో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 71, జీడబ్ల్యూఎంసీకి సంబంధించినవి 23, ఇతర శాఖలకు సంబంధించినవి 71 దరఖాస్తులు ఉన్నట్లు వెల్లడించారు.రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తులు అధికంగా వచ్చిన నేపథ్యంలో, వాటిని సంబంధిత తహసీల్దార్లకు పంపించి త్వరితగతిన పరిష్కారం కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, డీఆర్‌డీఓ రాంరెడ్డి, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, హౌసింగ్ పీడీ శ్రీవాణి, డీఎంహెచ్వో డాక్టర్ సాంబశివరావు, తదితర శాఖల జిల్లా అధికారులు మరియు ప్రజలు పాల్గొన్నారు

# ఏకైక యాదవ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు మంత్రి పదవి ఇవ్వాలి



**మన దునియా,ఖమ్మం జిల్లా: మార్చి 30**

.ఏప్రిల్ 5 వ తారీఖున ఖమ్మం బైపాస్ రోడ్డు రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో ఇటీవలజరిగిన ఖమ్మం జిల్లా స్థానిక సంస్థ ల ఎన్నికల లో గెలిచిన యాదవ కురుమసర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు , మున్సిపాలిటీ లలో గెలిచిన కౌన్సిల్లర్లు , జూబ్లీహిల్స్ ఉపఎన్నిక లో ఎమ్మెల్యే గా గెలిచిన నవీన్ యాదవ్ కు, జరిగే సన్మాన కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, యాదవ యువజన జిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం నాడు కూసుమంచి లో సర్పంచుల, ఉప సర్పంచుల, జలగం నగర్ లో కౌన్సిలర్ల సమక్షంలో సన్మాన కార్యక్రమ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో 18 శాతం ఉన్న యాదవ కురుమ జనాభాకు రాజకీయ ప్రాధాన్యత కల్పించడం లేదని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించి ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు మంత్రి పదవి ఇవ్వాలని, యాదవ కురుమల కు రాష్ట్ర స్థాయి లో, జిల్లా స్థాయి లో రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం గొర్రెల పెంపకం దారుల సంఘాలను నిర్లక్ష్యం చేసి అవినీతికి పాల్పడిందని, ఆ ప్రభుత్వాన్ని ధిక్కరించి కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా న్యాయం జరుగుతుందని మద్దతు పలకడం జరిగిందని కానీ ఇప్పటివరకుగొర్రెల సంఘాలకు యాదవ కురుమలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ విధమైన న్యాయం జరగలేదని, ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి, సత్వరమే చర్యలు తీసుకుని ప్రత్యేక నిధులు విడుదల చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చెన్ను వెంకటరమణ, మెండే వెంకటేష్ చేగొమ్మ- బత్తుల వీర స్వామి, తురకగూడెం -బుర్ర కృష్ణ, మల్లేపల్లి -తెల్ల మేకల కనకయ్య, నరసింహుల గూడెం- కలికిని లింగయ్య,, కొత్తూరు లోడిగ నీలకంఠం, నేలపట్ల నూకల శోభన్ బాబు, లోడిగ వెంకటరమణ, కౌన్సిలర్లు బోయిన కుమారి, బుర్ర మహేష్, సాయి, లింగంపల్లి గౌరుమాళ్ళ,మలాది మల్లయ్య ఏర్పుల శ్రీనివాసరావు, వీరభద్రం తీగల నాగరాజు, శివ, చెన్ను రవి చిన్న యాదగిరి ఆడెపు ఉపేందర్, గడ్డం గంగయ్య బాలిని శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ ధ్యేయం:

**మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తూముల.భుజంగరావు.**

**మన దునియా,ధూపహాడ్: మార్చి 30**



గ్రామాలలో మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ ధ్యేయం అని టీపీసిసి ప్రధాన కార్యదర్శి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తూముల భుజంగరావు అన్నారు. మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో సిసి రోడ్ నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ నన్నేపంగ. కమలమ్మ సైదులు ఉపసర్పంచ్ ఆర్తి నరేష్ లతో కలిసి కొబ్బరికాయలు కొట్టి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల ప్రభుత్వం అని, ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. గ్రామాలలో మౌలిక వసతులు వసతుల కల్పనకు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆర్తి. కేశవులు, మాజీ జెడ్పిటిసి పిన్నని కోటేశ్వరరావు వార్డు మెంబర్లు గ్రామ శాఖ అధ్యక్షులు మేకల మధు, బిట్టు వీరయ్య ,దొంగరి వెంకన్న, దొంగరి సైదులు మేకల నాగేష్ తదితరులు పాల్గొన్నారు

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
మార్చ్ । మంగళవారం । 31 । 2026


# ఒంటిమిట్ట లో ఏప్రిల్ 01 న రాముల వారి కల్యాణోత్సవం నిర్వహణ పై జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ముమ్మర తనిఖీ





### హెలిప్యాడ్,టిటిడి అతిథి గృహం,ఆలయం వద్ద ఏర్పాట్ల పరిశీలన


**మన దునియా,ఒంటిమిట్ట,మార్చి 30:**

ఏప్రిల్ 1న ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వారికి గౌ.రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు పట్టు వస్త్రాలు రాష్ట్ర ప్రభుత్వం తరపున సమర్పించనున్న నేపథ్యంలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను సోమవారం పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి,టిటిడి జె ఈ ఓ వి.వీర బ్రహ్మం.. ఒంటిమిట్ట శ్రీ కోదండ రామ స్వామి బ్రహ్మోత్సవాలలో అత్యంత కీలక ఘట్టమైన 'శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవానికి' జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధం చేస్తోంది. మొదట హెలిప్యాడ్ వద్ద జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించి అనంతరం టిటిడి అతిధిగృహంలో ముఖ్యమంత్రి బస చేసే వసతి గృహాన్ని పరిశీలించారు.అనంతరం ఆలయం వద్ద స్వామివారి దర్శనానికి విచ్చేసే ముఖ్యమంత్రి గారి పర్యటన కు సంబంధించి రూట్ మ్యాప్ ఆధారంగా టీటీడీ సివిఎస్ఓ మురళీ కృష్ణ,ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, సీఎం సెక్యూరిటీ తో కలసి పరిశీలించారు. హెలిప్యాడ్ వద్ద పటిష్టంగా బారికేడింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని,టిటిడి అతిధి గృహం వద్ద కట్టు దిట్టమైన భద్రత ఏర్పాట్లు పై జిల్లా కలెక్టర్ సీఎం సెక్యూరిటీతో చర్చించారు. ఆలయం వద్ద స్వామివారి దర్శనానికి విచ్చేసే ముఖ్యమంత్రి గారికి చేయవలసిన ఏర్పాట్లను పగడ్బందీగా చేయాలని ఆదేశించారుజిల్లా కలెక్టర్. ఈ కార్యక్రమంలో రాజంపేట సబ్ కలెక్టర్ భావన, ఏఎస్పి మనోజ్ రామ్నాథ్ హెడ్లే, మరియు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు..

# ఎరువులు ఎక్కువ ధరకు అమ్ముతున్నారని కలెక్టర్ కు పిర్యాదు చేసిన గంగారం మండల వాసులు

**మన దునియా,మహబూబాబాద్,గంగారం:మార్చి 30**

సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్ అన్ని విభాగాల జిల్లా అధికారులు, తొర్రూరు, మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, క్రిష్ణవేణి లతో అదేవిధంగా మండల అధికారులతో గూగుల్ మీట్ ద్వారా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం వచ్చిన దరఖాస్తుదారులతో కలెక్టర్ స్వయంగా ఫిర్యాదులు తీసుకొని వారి యొక్క వినతులను సవివరంగా విని సంబంధిత విభాగాల అధికారులకు వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. గంగారం మండలం దుబ్బగూడెం గ్రామానికి చెందిన గ్రామస్తులు స్తానికంగా ఉన్న ఫర్టీలైజర్ దుకాణ యజమానులు ఎరువులను ఎక్కువ ధరలకు అమ్ముతున్నారని, అదేవిధంగా తమ గ్రామానికి కేటాయించిన మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని వేరే గ్రామానికి తరలించారని తమపై అధిక వడ్డీ వ్యాపారం చేస్తున్నారని, మొక్క జొన్న తక్కువ ధరకు కొనుగోలు చేసి చెల్లిస్తున్నారని అట్టి ఫర్టీలైజర్ యజమానులపై చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి లో వచ్చిన (168) దరఖాస్తులను సంబందిత శాఖల అధికారులకు సత్వర పరిష్కారానికి ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జడ్పీ సీఈవో పురుషోత్తం, అన్ని విభాగాల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



వినతి పత్రం తేది:30:03:2026

శ్రీయుత గౌరవ నీయులైన మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ గార్కి నమస్కరించి వ్రాయునది ఏమనగా

అయ్యా!

విషయం: ఫర్టిలైజర్,పెస్టిసైడ్స్ యజమాని అధిక రేట్లు,వడ్డీ వ్యాపారం గూర్చి

పై విషయానుసరంగా తమంతో తెలియజేయు మనవి ఏమనగా మేము అనగా దుబ్బగూడెం గ్రా॥,గంగారం మం॥ మహబూబాబాద్ జిల్లా గ్రామ వాసులమైన మేము విన్నవించు విషయం ఏమనగా స్థానికంగా ఉన్న ఫెర్టిలైజర్ యజమానుల యొక్క ఆగడాలను అరికట్టాలని,అలాగే యూరియా ధర 266.50 ఉన్న ధరను కాకుండా వారి ఇష్టానుసారంగా గరిష్టంగా 500 రూ॥కు అమ్మడమే కాకుండా వాటికి తోడుగా కిర్తి,గ్రానువల్స్ లాంటివి 1000 రూ॥ కు అమ్మడం వలన ఒక్క యూరియా బస్తా కావాలంటే రైతు ఒక్క బస్తా 1500 రూ ॥ చెల్లించవలసి వస్తుంది. అలాగే రైతుకి ఇచ్చే బిల్స్ ఒకవిధంగా ఉండి,పెట్టుబడి ధరల విషయంలో మరోలా వ్యవహరిస్తున్న ఫెర్టిలైజర్ యజమానుల పట్ల తగు చర్యలు తీసుకోగలరని వేడుకుంటున్నాము.

నోట్:
- దుబ్బగూడెంకు కేటాయించిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మామిడిగూడెం తరలించడం పట్ల చర్యలు .
- అమాయక రైతుల పట్ల అధిక వడ్డీ వ్యాపారం
- మొక్కజొన్న ధర 2400 కాకుండా 2250 చెల్లించడం
- ఆ యజమానుల లైసెన్సుల రద్దు

కృతజ్ఞులతో .. ఇట్లు
దుబ్బగూడెం గ్రామపంచాయతి రైతులు

COLLECTOR PESHI
30 MAR 2026
MAHABUBABAD

Scanned with OKEN Scanner

# ఉద్యమకారుల అరెస్టులను సహించం

**ప్రభుత్వం ఇచ్చిన హామీలను ముందు నెరవేర్చండి**

**షాద్ నగర్ లో తెలంగాణ ఉద్యమకారుల ఆందోళన**

**ప్రొఫెసర్ జయశంకర్ సర్ విగ్రహం ముందు పోలీసు చర్యలకు తెలంగాణ సంక్షేమ సంఘం నిరసన**

**మన దునియా,రంగారెడ్డి జిల్లా: మార్చి 30**

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల అక్రమ అరెస్టులను వెంటనే ఆపాలని రంగారెడ్డి జిల్లా తెలంగాణ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు ఏ శ్రీనివాస్ రెడ్డి, ఉద్యమకారులు సుధాకర్ రవికుమార్ గౌడ్ అధ్యక్షుల రాజు మేకల వెంకటేష్ సునీల్ రెడ్డి శేఖర్ గౌడ్ నరసింహ శంకర్ గౌడ్ తదితరులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. సోమవారం తెలంగాణ ఉద్యమకారులను నియోజకవర్గ వ్యాప్తంగా పోలీసులు ప్రభుత్వ ఆదేశాలతో అరెస్టులు చేయడం సహించబోమని హెచ్చరించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఉద్యమ కారులను అనవసరంగా అరెస్టు చేయడం తగదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను




వెంటనే నెరవేర్చాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి బోగస్ అరెస్టులను వెంటనే ఆపేయాలని ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పోలీస్ అధికారుల తీరుపై నిరసన ప్రదర్శించారు..

## ఏసీబీకి చిక్కిన తిమ్మాజిపేట ఎస్సై

**మన దునియా,నాగర్ కర్నూల్ జిల్లా,తిమ్మాజిపేట:మార్చి 30**

ఓ వ్యక్తి నుంచి రూ.20వేలు లంచం తీసుకుంటూ ఎస్సై పట్టుబడిన సంఘటన నాగర్ కర్నూల్ జిల్లాలో చోటు చేసుకుంది. ఒక కేసుకు సంబంధించి ఈనెల 07న ఒక వ్యక్తి వద్ద నుంచి రూ.30 వేలు డిమాండ్ చేసి రూ. 20వేలు లంచం తీసుకున్న నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట ఎస్సై హరిప్రసాద్ రెడ్డి నీ సోమవారం మహబూబ్ నగర్ ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణ ఆధ్వర్యంలో అదుపులోకి తీసుకున్నారు. ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. ఇసుక కొడుతున్న ఓ వ్యక్తికి సంబంధించిన ట్రాక్టర్, జేసీబీని పట్టుకొని ఈనెల 5వ తేదీన ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి కేసు నమోదు చేసి వివరాలను నాగర్ కర్నూల్ జిల్లా మైనింగ్ అధికారులకు తెలిపారు.మైనింగ్ అధికారులు ఆ వాహనాలకు రూ. 60 వేలు ఫైన్ వేశారు. ఈ డబ్బులను ఈనెల 7వ తేదీన చెల్లించి వాహనాల రిలీజ్ కోసం పత్రాలను తెచ్చి ఎస్సైకి ఇచ్చాడు. రూ.30 వేలు ఇస్తేనే వాహనాలను విడుదల చేస్తాను అని ఎస్సై చెప్పాడు. మైనింగ్ ఫైన్ కట్టడంతో పాటు.. మళ్లీ రూ. 30 వేలు కట్టవలసి రావడంతో వాయిస్ రికార్డింగ్ లు..20వేల రూపాయలు చెల్లించిన అంశాలతో ఆ వ్యక్తి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. అన్ని ఆధారాలతో ఏసీబీ అధికారులు సోమవారం పోలీస్ స్టేషన్ కు చేరుకొని ఎస్సైని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు డి.ఎస్.పి బాలకృష్ణ వెల్లడించారు




## కేంద్ర సాయుధ పోలీస్ బలగాల సాధారణ పరిపాలన (సీఏపీఏఫ్) బిల్లు-2026పై రాజ్యసభలో మాట్లాడిన:ఎంపీ రవిచంద్ర

**మన దునియా,హైదరాబాద్: మార్చి 30**



కేంద్ర సాయుధ పోలీసు బలగాలు (సీఏపీఏఫ్) దేశ అంతర్గత భద్రతకు వెన్నుముక వంటివని సీఆర్పీఎఫ్,బీఎస్ఎఫ్, సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్,ఐటీబీపీ,ఎస్ఎస్బీ తదిరత బలగాలు దేశ సరిహద్దులను కాపాడటం, ఉగ్రవాదాన్ని ఎదుర్కొనడం, చట్టవ్యవస్థను పరిరక్షించడం వంటి కీలక బాధ్యతలను అత్యంత నిబద్ధతతో నిర్వహిస్తున్నాయని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు."కేంద్ర సాయుధ పోలీస్ బలగాల సాధారణ పరిపాలన బిల్లు -2026పై"రాజ్యసభలో సోమవారం జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు.అయితే, ఈ బలగాల పరిపాలనా వ్యవస్థ ఇప్పటివరకు విభిన్నంగా, సంక్లిష్టంగా, కొంతమేర పాత పద్ధతుల్లో కొనసాగుతున్నదని ఎంపీ రవిచంద్ర అభిప్రాయపడ్డారు.ఆ బలగాలకు వేర్వేరు నియమాలు, నిబంధనలు ఉండటం వల్ల అయోమయం, ఆలస్యం, పనితీరు లోపాలు చోటు చేసుకుంటున్నాయని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో తీసుకువచ్చిన బిల్లు చాలా ముఖ్యమైనది, కీలకమైనది ఎంపీ రవిచంద్ర చెప్పారు.నియామకాలు, సేవా నిబంధనలు, బదిలీలు, పదోన్నతులు, క్రమశిక్షణ వంటి విషయాలలో ఒకే విధమైన వ్యవస్థను తీసుకు వచ్చేందుకు ఈ బిల్లు ద్వారా వీలవుతుందని ఎంపీ వద్దిరాజు వివరించారు. బలగాలన్నింటిలో ఒకే విధమైన నియమాలు ఉండటం వల్ల సమన్వయం మరింత మెరుగుపడుతుందని ఆయన చెప్పారు.సిబ్బంది నిర్వహణలో స్పష్టత రావడమే కాక జవాన్లలో మరింత ఉత్సాహం పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.నిర్ణయాల ప్రక్రియ వేగవంతం అవుతుందని,పారదర్శకత, బాధ్యత మరింత బలపడుతుందని ఎంపీ రవిచంద్ర అన్నారు.అయితే, ఈ బిల్లును అమలు చేసే సమయంలో కొన్ని ముఖ్యమైన అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యంగా జవాన్ల సంక్షేమం,మానసిక ఆరోగ్యం, కుటుంబ సహాయం, పని–జీవిత సమతౌల్యం, సరైన సెలవుల విధానం, ఆధునిక శిక్షణ, సాంకేతిక పరిజ్ఞానం అవసరమని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.అలాగే, ఫిర్యాదులు స్వీకరించడం,వాటిని సకాలంలో పరిష్కరించే వ్యవస్థ బలంగా ఉండాలని, రాష్ట్రాలతో సమన్వయం ఇంకా మెరుగుపడాల్సిన అవసరం ఉందని ఎంపీ వద్దిరాజు సూచించారు.ఈ సందర్భంగా ఆయన తెలంగాణ రాష్ట్ర అనుభవాన్ని ఉదాహరణగా చూపిస్తూ,తమ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పాలనలో భద్రతా వ్యవస్థను ఆధునీకరించడానికి తీసుకున్న చర్యలను వివరించారు.అవసరమైన ఆధునిక వాహనాలు, ఆయుధాలు సమకూర్చడమే కాక సర్వైలెన్స్, ఇంటెలిజెన్స్ వ్యవస్థల ద్వారా నక్సలిజం వంటి సమస్యలను సమర్థవంతంగా నియంత్రించగలిగినట్లు ఎంపీ రవిచంద్ర చెప్పారు.ఈ బిల్లు సరైన మార్పులతో అమలు చేసినట్టయితే దేశ భద్రతను మరింత బలపరుస్తుందని, జవాన్ల మనోబలాన్ని పెంచుతుందని ఆయన అన్నారు. "దేశాన్ని కాపాడే వారికి మనం కేవలం మాటలతో కాకుండా, సమర్థవంతమైన విధానాలతో మద్దతు ఇవ్వాలి"అని ఎంపీ వద్దిరాజు చెప్పారు.

## ఉత్తరప్రదేశ్లోని బారాబంకి జిల్లాలో దారుణ ఘటన చోటుచేసుకుంది.

**మన దునియా,ఉత్తరప్రదేశ్: మార్చి 30**



కేవలం ఐస్క్రీమ్ అమ్ముతున్నాడనే చిన్న కారణంతో 25 ఏళ్ల యువకుడిని 50 ఏళ్ల వ్యక్తి పట్టపగలే గొంతు కోసి హత్య చేశాడు. నిందితుడు బాధితుడి తలని శరీరం నుండి వేరు చేయడమే కాకుండా, దానిని తగులబెట్టేందుకు కూడా ప్రయత్నించడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. శనివారం జరిగిన ఈ ఘాతుకం చూసి అక్కడున్న వారంతా భయాందోళనలతో పరుగులు తీశారు. పోలీసుల కథనం ప్రకారం.. బాబ్లూ అనే యువకుడు తన ఊరికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామానికి ప్రతిరోజూ లాగే ఐస్క్రీమ్ అమ్ముకోవడానికి వెళ్లాడు. అయితే, అక్కడ ఐస్క్రీమ్ అమ్మకూడదని శంకర్ యాదవ్ అనే వ్యక్తి అభ్యంతరం వ్యక్తం చేశాడు. బాబ్లూ అక్కడి నుండి వెళ్ళడానికి నిరాకరించడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం పెరిగింది.ఆగ్రహంతో ఊగిపోయిన శంకర్ యాదవ్, పదునైన ఆయుధంతో బాబ్లూపై దాడి చేసి అతని తల నరికేశాడు. అనంతరం మృతదేహాన్ని మంటల దగ్గర ఉంచి పాక్షికంగా తగులబెట్టాడు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని నిందితుడిని అరెస్టు చేశారు. బారాబంకి ఎస్పీ అర్పిత విజయవర్గియా మాట్లాడుతూ.. నిందితుడి మానసిక స్థితి సరిగ్గా లేనట్లు కనిపిస్తోందని, చాలా చిన్న కారణానికే ఈ దారుణానికి ఒడిగట్టాడని తెలిపారు. బాధితుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి ప్రస్తుతం పోలీసులు నిందితుడిని తరలించారు. విచారిస్తున్నారు. ఈ కిరాతక హత్యతో ఆ ప్రాంతమంతా భయానక వాతావరణం నెలకొంది.

## గుంజేడు ముసలమ్మ ఆలయ హుండీ లెక్కింపు: రూ. 4.03 లక్షల ఆదాయం

**మన దునియా,మహబూబాబాద్ జిల్లా:మార్చి 30**



కొత్తగూడ మండలం గుంజేడు ముసలమ్మ దేవాలయంలో సోమవారం హుండీ లెక్కింపు. మహబూబాబాద్కు చెందిన లక్ష్మీ వెంకటేశ్వర సేవా సమితి సభ్యుల సహకారంతో ఈ లెక్కింపు కార్యక్రమం జరిగింది.రూ. 4,03,597 నగదు వచ్చినట్లు ఈఓ అనిల్ తెలిపారు.? గత ఏడాది నవంబర్ 18, 2025 నుండి మార్చి 30, 2026 వరకు భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించారు.ఈ లెక్కింపులో నేపాల్కు చెందిన (2007, 2009 నాటి) మూడు నాణేలు, ఒక అరబ్ దేశకు చెందిన నాణెం.రెండు పురాతన నాణేలు లభ్యమయ్యాయి.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి వెంకటేశ్వర్లు, అటెండర్ వెంకన్న, ఆలయ సిబ్బంది మరియు సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## వరంగల్‌లో కేంద్ర ఉన్నత విద్యాసంస్థల ఆవశ్యకతపై లోక్‌సభలో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

### తెలంగాణకు కేంద్ర ఉన్నత విద్యాసంస్థల్లో అన్యాయం

**మన దునియా,వరంగల్ జిల్లా: మార్చి 30**



వరంగల్ లోక్‌సభ సభ్యురాలు డా. కడియం కావ్య తెలంగాణ రాష్ట్రంలో, ముఖ్యంగా వరంగల్ పార్లమెంటరీ నియోజకవర్గంలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని ఉన్నత విద్యాసంస్థలు (హెచ్ ఈ ఎల్ ఎస్) పరిమితంగా ఉండటంపై లోక్‌సభలో ఆందోళన వ్యక్తం చేశారు.సోమవారం పార్లమెంట్ లో ప్రశ్నోత్తర సమయంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య రాష్ట్రంలో ఉన్న కేంద్ర ఉన్నత విద్యాసంస్థల సంఖ్య, వరంగల్‌లో వాటి స్థితి, 2023-25 కాలానికి మౌలిక వసతులు, పరిశోధన గ్రాంట్లు, డిజిటల్ లెర్నింగ్‌కు కేటాయించిన నిధుల వివరాలు కోరారు. అలాగే ఉన్నత విద్యలో స్థూల నమోదు నిష్పత్తి జి ఈ ఆర్, నియోజకవర్గ స్థాయిలో విద్యార్థుల నమోదు గణాంకాలు, కేంద్ర పథకాల కింద స్కాలర్‌షిప్ లబ్ధిదారుల వివరాలు, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపుకు కేంద్ర ప్రభుత్వ తీసుకుంటున్న చర్యలపై వివరాలు అడిగారు.ఈ మేరకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సమాధానంలో తెలంగాణలో కేవలం 9 కేంద్ర ఉన్నత విద్యాసంస్థలు మాత్రమే ఉన్నాయని, వరంగల్ నియోజకవర్గంలో ఒక్క ఎన్ఐటి మాత్రమే ఉందని వెల్లడించారు. అయితే రాష్ట్రంలో 35 కేంద్ర విద్యాలయాల్లో వరంగల్‌కు ఒకటే కేటాయించడం కూడా కేంద్ర వైఖరిని స్పష్టంగా చూపుతోందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. తెలంగాణలో ఉన్నత విద్యలో నమోదు నిష్పత్తి జిఈఆర్ దేశ సగటు కంటే ఎక్కువగా ఉన్నప్పటికీ, కేంద్రం నుంచి తగిన మౌలిక వసతులు, సంస్థలు అందకపోవడం రాష్ట్ర యువతకు నష్టం కలిగిస్తోందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఆవేదన వ్యక్తం చేశారు. వరంగల్‌లో 1.65 లక్షలకుపైగా విద్యార్థులు ఉన్నప్పటికీ, కేంద్ర స్థాయి విద్యాసంస్థల విస్తరణ జరగకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఎన్ఐటి వరంగల్‌కు కేటాయించిన రూ.64.38 కోట్ల నిధులు సరిపోవని, కొత్త కేంద్ర విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయాలని వరంగల్ ఎంపీ డిమాండ్ చేశారు. కేంద్రం ప్రకటిస్తున్న పథకాలు కాగితాలపైనే మిగిలిపోకుండా, తెలంగాణలో భౌతికంగా సంస్థల రూపంలో కనిపించాలన్నారు. వరంగల్ వంటి అర్బన్-రూరల్ ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్రం తక్షణ చర్యలు తీసుకుని, విద్యా రంగంలో సమానత్వాన్ని పాటించాలని ఎంపీ కడియం కావ్య స్పష్టం చేశారు.

## మూడవ తరగతి విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యం పరీక్షించేందుకు ఈనెల 30 31 పౌండేషన్ లెర్నింగ్

### స్టడీ (ఎఫ్ఎల్ ఎస్ ) పేరిట కేంద్ర ప్రభుత్వం సర్వే



**మన దునియా, వాజేడు: మార్చి 30**



రాష్ట్రంలో 407 ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో మూడవ తరగతి విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యం పరీక్షించేందుకు ఈనెల 30 31న ఫౌండేషన్ లెర్నింగ్ (ఎఫ్ ఎల్ ఎస్) పేరిట కేంద్ర ప్రభుత్వం ఈ సర్వే నిర్వహిస్తున్నారు. ఈ సర్వేలో భాగంగా ములుగు జిల్లా వాజేడు మండలంలోని ఎంపియుపిఎస్ జగన్నాథపురం మరియు ఎంపీ పి ఎస్ చెరుకూరు పాఠశాలలోని మూడవ తరగతి అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించడానికి కేంద్ర ప్రభుత్వం గుర్తించిన ఫీల్డ్ ఇన్వెస్ట్ గెటర్స్ వచ్చి విద్యార్థుల యొక్క సామర్థ్యాలను పరీక్షించడం జరిగింది మూడో తరగతి విద్యార్థులకు సామర్థ్యాలను పరీక్షిస్తున్న సమయంలో ములుగు జిల్లా ఉల్లాస్ కోఆర్డినేటర్ డాక్టర్ కృష్ణ బాబు మరియు వాజేడు మండల విద్యాధికారి తేజవత్ వెంకటేశ్వర్లు పర్యవేక్షించడం జరిగింది ఇన్వెస్టర్లుగా డి ఈ డి విద్యార్థులు అయిన వైష్ణవి మరియు అంజలి గారు పాల్గొన్నారు



## ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారమే లక్ష్యం ప్రజాదివాస్‌లో జిల్లా ఎస్పీ





**మన దునియా,భూపాలపల్లి జిల్లా: మార్చి 30**

భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ ప్రజాదివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన పిర్యాదుదారుల నుండి మొత్తం 20 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు జారీ చేశారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత చేరువగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ప్రతి సోమవారం నిర్వహించే ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వాటిని త్వరితగతిన పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.

## ఇకనైనా ప్రభుత్వం మాపై మొండివైఖరి వీడనాడాలి








- న్యాయపరమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలి
- విద్య అర్హత ఆధారంగా అర్జిజన్ ఉద్యోగులుగా కన్వర్షన్ చేయాలి
- ఆర్టిజన్ ఏపీఎస్ ఈబి సర్వీస్ రూల్స్ అమలయ్యేలా చూడాలి.
- జీవో నెంబర్ 11 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలి.
- సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం తీవ్రం చేస్తాం
- ఏప్రిల్ 8 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేపడతాం
- టీవీఏఈ జేఏసి రాష్ట్ర నాయకులు కావలి వెంకటేష్ హెచ్చరిక

**మన దునియా,షాద్‌నగర్:మార్చి 30**



షాద్‌నగర్ డివిజన్ కార్యాలయం ఎదుట విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు సోమవారం ధర్నా నిర్వహించారు. డివిజన్ జేఏసీ చైర్మన్ కే. ఆంజనేయులు, కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీవీఏఈ జేఏసీ రాష్ట్ర నాయకులు కావలి వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆర్టిజన్ కార్మికులపై ప్రభుత్వం వివక్ష చూపుతోందని ఆరోపించారు. విద్యుత్ ఉద్యోగులతో సమానంగా ఆర్టిజన్లకు సర్వీస్ రూల్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్లకు ఏపీఎస్ఈబి సర్వీస్ రూల్స్ వర్తింపజేయాలని కోరారు.అన్మ్యాన్డ్, సొసైటీ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించాలన్నారు. పీస్ రేట్ కార్మికులు, ప్రైవేట్ కలెక్షన్ ఏజెంట్లు, మీటర్ రీడర్లు, ఎస్పీఎం కార్మికులు, హమాలీలకు జీవో నం.11 ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2026 పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు.ఆర్టిజన్లు, అన్మ్యాన్డ్ వర్కర్లు, స్పాట్ బిల్లర్లు, ఎస్పీఎం వర్కర్లను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు.సమస్యలను పరిష్కరించకపోతే ఏప్రిల్ 8 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేపడతామని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జేఏసీ నాయకులు హెచ్చరించారు. న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చకపోతే సమ్మె మరింత ఉద్ధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు శేఖర్, యాదగిరి , రఘుపతి జేఏసీ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో పారాక్వాట్ నిషేధిస్తూ..అసెంబ్లీ సంచలన తీర్మానం

**మన దునియా,హైదరాబాద్: మార్చి 30**




తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రమాదకరమైన పురుగుల మందు 'పారాక్వాట్ డైక్లోరైడ్' తయారీ, వినియోగం, రవాణా మరియు దిగుమతిపై పూర్తిస్థాయి నిషేధం విధిస్తూ రాష్ట్ర అసెంబ్లీ కీలక తీర్మానాన్ని ఆమోదించింది.కేవలం రాష్ట్రంలోనే కాకుండా, దేశవ్యాప్తంగా ఈ రసాయనాన్ని నిషేధించాలని కేంద్రాన్ని కోరుతూ ఈ తీర్మానం ప్రవేశపెట్టారు. సాధారణంగా కలుపు నివారణకు వాడే ఈ మందు, మానవ ప్రాణాలకు అత్యంత హానికరం కావడమే కాకుండా దీనికి విరుగుడు కూడా లేదు.ఇటీవల ప్రముఖ నటుడు రాహుల్ రామకృష్ణ సోదరుడు పారాక్వాట్ విషప్రయోగం వల్ల మరణించడంతో, ఆయన సోషల్ మీడియా వేదికగా ఈ మందును నిషేధించాలని ప్రభుత్వాన్ని గట్టిగా కోరారు. ఈ ఘటనతో పాటు రాష్ట్రంలో పెరుగుతున్న ఆత్మహత్యల నేపథ్యంలో, పర్యావరణానికి మరియు ప్రజారోగ్యానికి చేటు చేసే ఈ రసాయనాన్ని తక్షణమే అరికట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. గతంలోనే కొన్ని రాష్ట్రాలు దీనిపై పాక్షిక నిషేధం విధించినప్పటికీ, తెలంగాణ ప్రభుత్వం ఒక అడుగు ముందుకు వేసి దీనిని పూర్తిగా నిర్మూలించేందుకు సిద్ధమైంది.

# ప్రజల భద్రత కోసం పోలీసుల ప్రత్యేక చొరవ








**ప్రజా సేవలో పోలీస్ శాఖ మరో ముందడుగు**
**పసరలో భారీ స్థాయిలో ఉచిత కంటి పరీక్ష వైద్య శిబిరం**
**500 మందికి సేవలు 300 మందికి కళ్ల అద్దాలు పంపిణీ**
**ములుగు డీఎస్పీ కిషోర్**

**ములుగు జిల్లా మార్చి 30 మన దునియా**

ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని పసర లో సోమవారం రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ ప్రోగ్రామ్లో భాగంగా పసరలో ఉచిత కంటి చూపు వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారుములుగు జిల్లా ఎస్పీ సుధీర్ కేకన్ ఆదేశాల మేరకు డీఎస్పీ కిషోర్ సూచనలతో సీఐ దయాకర్ పర్యవేక్షణలో పసర ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో ఈ శిబిరం జరిగింది పసరలోని ఎస్ఎస్ గార్డెన్స్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి శరత్ మాక్సి విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి హాస్పిటల్ వరంగల్ వైద్య నిపుణుల బృందం సహకారం తో ఈ శిబిరంలో సుమారు 560 మంది డ్రైవర్లు వాహన యజమానులు యువత వృద్ధులు గ్రామస్తులు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు వైద్యులు నిర్వహించిన పరీక్షల అనంతరం 300 మందికి ఉచితంగా కళ్ల అద్దాలు పంపిణీ చేయడం జరిగింది మరో 200 మంది రోగులను ప్రత్యేక వైద్య పరీక్షలు మరియు శస్త్రచికిత్సల కోసం ఉన్నత ఆసుపత్రులకు రిఫర్ చేయడం జరిగింది ఈ కారకానికి ముఖ్యఅతిథిగా ములుగు డిఎస్పి కిషోర్ సార్ పసర సిఐ దయాకర్ ఎస్ఐ తాజుద్దీన్ సార్ లు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో కంటి చూపు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు ముఖ్యంగా డ్రైవర్లు కంటి ఆరోగ్యంపై నిరంతరం శ్రద్ధ వహించాలని సూచించారు సరైన చూపు లేకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆయన హెచ్చరించారు శిబిరం నిర్వహణలో పోలీస్ సిబ్బంది వైద్య బృందం సమన్వయంతో సేవలు అందించగా ప్రజలు పెద్ద ఎత్తున స్పందించడం విశేషం ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడంలో కీలకంగా నిలిచింది కంటి వైద్య పరీక్ష శిబిరానికి హాజరైన వారికి భోజన సదుపాయం కల్పించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో డీఎస్పీ కిషోర్ సిఐ దయాకర్ ఎస్ఐ లు తాజుద్దీన్ కమలాకర్ జగదీష్ పస్రా నార్లాపూర్ తాడువాయి పిఎస్ఐలు ఆంజనేయులు సతీష్ శరత్ సిబ్బంది స్థానిక సర్పంచ్ ఉప సర్పంచ్ వైద్యులు కల్పన శ్రీజ వైద్య సిబ్బంది పోలీస్ సిబ్బంది డ్రైవర్ లు వాహన యజమానులు వృద్ధులు యువత గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజల సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలి





- **జిల్లా కలెక్టర్, ఐటిడిఏ ఏటూర్ నాగారం ఇంచార్జ్ ప్రాజెక్టు ఆఫీసర్ దివాకర టిఎస్.**

**మన దునియా,ములుగు జిల్లా: మార్చి 30**



ప్రజల సమస్యల పరిష్కారం కోసం సత్వర చర్యలు తీసుకోవాలని దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి – గిరివాణి గిరిజన దర్బార్ కార్యక్రమం లో స్వయంగా ప్రజల నుండి దరఖాస్తులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. స్వీకరించారు. ప్రజావాణి – గిరివాణి గిరిజన దర్బార్ కార్యక్రమానికి భూ సమస్యలకు 32, ఇందిరమ్మ ఇళ్లకు 09, పెన్షన్ 32, ఉపాధి కల్పన 01,ఇతర సమస్యలు 22, మొత్తం 96 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే ప్రజా సమస్యల దరఖాస్తులను నిర్లక్ష్యం వహించకుండా వెనువెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ వేగం పెంచేలా చూడాలని, బిల్లుల చెల్లింపు లలో అలసత్వం వహించకూడదని పేర్కొన్నారు. ఎల్పిజి గ్యాస్, పెట్రోల్, డీజిల్ అక్రమంగా నిలువ చేసుకోకుండ అధికారులు తనిఖీలు చేపట్టాలని, ఉద్దేశపూర్వకంగా ఎవరైనా కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, డిఆర్డిఓ శ్రీనివాస్, హార్టికల్చర్ అధికారి సంజీవరావు, డి ఎం హెచ్ ఓ వేణుగోపాలరావు, డిపిఓ వెంకయ్య, డీఈవో సిద్ధార్థ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపి ఓ డి లు, ఎంపి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

**ఆశా కార్యకర్తలకు కాంగ్రెస్ ఇచ్చిన 18000 వేతనం హామీలు**
**నిలబెట్టుకోవాలి కనీస వేతనాలు అమలు చేయకుండా చేస్తున్న ప్రభుత్వం**







**మన దునియా, వాజేడు:మార్చి 30**

ఆశ వర్కర్స్ యూనియన్ (సి ఐ టి యు )రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు సోమవారం ఏటూరు నాగారం వై జంక్షన్ వద్ద మంగపేట కన్నాయిగూడెం వాజేడు వెంకటాపురం ఏటూరు నాగారం మండలాల కార్యకర్తలు బయట ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం పై నిరసన తెలియజేయడం జరిగింది అనంతరం( సిఐటియు) జిల్లా అధ్యక్షులు కొప్పుల రఘుపతిరావు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు 18 వేల రూపాయల వేతనం ఇస్తామని హామీ ఇచ్చింది అధికారంలోకి వచ్చాక విస్మరించారని ఇచ్చిన మాట హామీ అమలు చేయాలని చలో హైదరాబాద్ పిలుపునిస్తే అక్రమ అరెస్టులు చేయించిందని ప్రభుత్వం మహిళలు అని కూడా చూడకుండా ఇండ్లలో సొరబడి అరెస్టు చేయించారని శాంతియుతంగా ఆందోళన చేస్తున్న కార్యకర్తలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్భందించారని మహిళల పట్ల ఇంత కర్క సొంగ రేవంత్ సర్కార్ వ్యవహరించటం బాధాకరంగా ఉంది అన్నారుప్రభుత్వం పోలీసుల దుశ్చర్యకు నిరసనగా ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ఆశా కార్యకర్తలు జాతీయ రహదారిపై నిరసన తెలుపుతూ ఉన్నారని ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 18 వేల వేతనం కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి అమలు చేయాలని పని భారం తగ్గించాలని వారు మాట్లాడుతూ అన్నారు కార్మికుల పై స్కీం వర్కర్లపై ప్రభుత్వం తీరు మారకపోతే సమ్మెకు పోవాల్సి వస్తుందని దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎండి దావూదు పాల్గొని సంఘీభావం తెలియజేశారు సిఐటియు నాయకులు కట్ట నరసింహ చారి మడే రవి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మడే శ్రావ్య ఆశా కార్యకర్తలు బొగ్గు సరిత రాజ్యలక్ష్మి సిహెచ్ నాగమణి కే రజిత యస్ స్వరూప చంద్రవాని దేవి కుమారి లతో పాటు 200 మంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రజలు గ్యాస్ సరఫరాపై అపోహాలు పడవద్దు

**జిల్లా లో సరిపడా గ్యాస్ నిల్వలు అందుబాటులో ఉన్నాయి.**




**కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు :: జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**మన దునియా,ములుగు జిల్లా: మార్చి 30**



ప్రజలు గ్యాస్ సరఫరా పై ఎలాంటి అపోహాలు పడవద్దని, జిల్లాలో సరిపడా గ్యాస్ నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఎవరైనా ఉద్దేశపూర్వకంగా అక్రమంగా నిల్వ చేసి కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.సోమవారం ములుగు లిటిల్ ఫ్లవర్ స్కూల్ సమీపంలోని ఎల్ పి జి లక్ష్మి హెచ్ పి గ్యాస్ గోదాం ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గోదాం లో నిల్వ ఉన్న ఎల్పిజి హెచ్ పి గ్యాస్ సిలిండర్ లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎప్పటికప్పుడు స్టాక్ నిలువలు రిజిస్టర్లో నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. గ్యాస్ సరఫరాలో అక్రమాలకు పాల్పడిన ప్రజల నుంచి అధిక రుసుము వసూలు చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎల్పిజి గ్యాస్ సరఫరాలో ప్రజలు ఎలాంటి ఆందోళనలకు,అపోహలకు గురికావద్దని,గ్యాస్ కొరత ఉందంటూ వస్తున్న పుకార్లను నమ్మవద్దని స్పష్టం చేశారు. సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా డిస్ట్రిక్ట్ ఎనర్జీ సప్లై, మానిటరింగ్ కమిటీ ఆధ్వర్యంలో పౌర సరఫరాల అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిస్టిక్ ఎనర్జీ సప్లై, మానిటరింగ్ కమిటీ కన్వీనర్, సివిల్ సప్లై అధికారి సయ్యద్ షా ఫైసల్ హుస్సేని , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మన దునియా


మన అక్షరం - మన ప్రపంచం

## కొత్త ప్రియుడితో ఆలయంలో మలైకా అరోరా.. ఎవరీ హర్ష్ మెహతా?

బాలీవుడ్ నటి, ఫ్యాషన్ ఐకాన్ మలైకా అరోరా మరోసారి తన వ్యక్తిగత జీవితంపై జరుగుతున్న చర్చతో వార్తల్లో నిలిచారు. నటుడు అర్జున్ కపూర్‌తో విడిపోయిన తర్వాత ఆమె కొత్త బాయ్‌ఫ్రెండ్‌తో డేటింగ్‌లో ఉన్నారనే ఊహాగానాలు జోరందుకున్నాయి. ఈ ప్రచారానికి బలం చేకూరుస్తూ, ఆదివారం ఆమె తన కొత్త ప్రియుడిగా భావిస్తున్న హర్ష్ మెహతాతో కలిసి రాజస్థాన్‌లోని ఆదినాథ్ జైన దేవాలయాన్ని సందర్శించారు. ఈ పర్యటనకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.ఆలయ సందర్శన కోసం మలైకా తెలుపు రంగు కుర్తా ధరించి చాలా నిరాడంబరంగా కనిపించగా, హర్ష్ నీలిరంగు షర్ట్‌లో ఉన్నారు. మొదట ఈ పర్యటనను రహస్యంగా ఉంచాలనుకున్నప్పటికీ, మలైకా రాక గురించి తెలియడంతో ఆమెను చూసేందుకు భారీ సంఖ్యలో అభిమానులు, స్థానికులు ఆలయానికి తరలివచ్చారు. దీంతో అక్కడ కాస్త గందరగోళం నెలకొంది. అక్కడికి వచ్చిన వారితో ఈ జంట సెల్ఫీలు దిగారు. జనం తాకిడి పెరగడంతో స్థానిక అధికారులు జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.


ఎవరీ హర్ష్ మెహతా?

గత కొన్ని నెలలుగా మలైకాతో కనిపిస్తున్న ఈ హర్ష్ మెహతా ఎవరనే ఆసక్తి అందరిలోనూ నెలకొంది. 33 ఏళ్ల హర్ష్ మెహతా వృత్తిరీత్యా ఒక డైమండ్ వ్యాపారి. వీరిద్దరిపై డేటింగ్ పుకార్లు గత ఏడాది అక్టోబర్‌లో ముంబైలో జరిగిన ఎన్రికే ఇగ్లేసియాస్ మ్యూజిక్ కాన్సర్ట్ జరిగినప్పటి నుంచి మొదలయ్యాయి. ఆ షోలో ఇద్దరూ కలిసి కనిపించి, మాట్లాడుకుంటూ ఎంజాయ్ చేశారు. ఆ తర్వాత ఒకరి తర్వాత ఒకరు అక్కడి నుంచి వెళ్లిపోవడం కెమెరాలకు చిక్కడంతో వీరి మధ్య ఏదో ఉందనే ప్రచారం మొదలైంది.నవంబర్ 26న ముంబై ఎయిర్‌పోర్ట్‌లో రెండోసారి కనిపించడంతో ఈ ఊహాగానాలు మరింత బలపడ్డాయి. ఆ సమయంలో ఇద్దరూ కెమెరాలను తప్పించుకోవడానికి వేర్వేరుగా నడిచారు. మలైకా ముందు వెళ్లగా, ముఖానికి మాస్క్ ధరించిన హర్ష్ ఆమెను అనుసరించారు. చివరికి ఇద్దరూ ఒకే కారు ఎక్కి వెళ్లిపోవడంతో వారి సంబంధంపై వస్తున్న వార్తలు నిజమేనని చాలామంది భావించారు.గతంలో మలైకా నటుడు అర్జున్ కపూర్‌తో 2018 నుంచి రిలేషన్‌షిప్‌లో ఉండి, 2024లో విడిపోయారు. అంతకుముందు నటుడు, నిర్మాత అర్బాజ్ ఖాన్‌ను 1998లో వివాహం చేసుకుని, 2017లో విడాకులు తీసుకున్నారు. వీరికి అర్హాన్ ఖాన్ అనే కుమారుడు ఉన్నాడు. అయితే, తాజా డేటింగ్‌పై వస్తున్న వార్తలపై మలైకా గానీ, హర్ష్ గానీ ఇప్పటివరకు స్పందించలేదు.



## చరిత్ర సృష్టించిన 'ధురంధర్ 2'.. వసూళ్లలో సరికొత్త సంచలనం

రణవీర్ సింగ్ నటించిన స్పై యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్: ది రివెంజ్' బాక్సాఫీస్ వద్ద సరికొత్త సంచలనం సృష్టిస్తోంది. ఈ చిత్రం విడుదలైన కేవలం 11 రోజుల్లోనే తన మొదటి భాగం సాధించిన మొత్తం లైఫ్‌టైమ్ కలెక్షన్లను అధిగమించి చరిత్ర సృష్టించింది. నాలుగు నెలల క్రితం విడుదలైన 'ధురంధర్' మొదటి భాగం ప్రపంచవ్యాప్తంగా రూ. 1,307.35 కోట్లు వసూలు చేయగా, 'ధురంధర్ 2' కేవలం 11 రోజుల్లోనే రూ. 1,363.15 కోట్ల గ్రాస్‌ను రాబట్టింది. ఇందులో భారత్ నుంచి రూ. 1,013.15 కోట్లు రాగా, ఓవర్సీస్ మార్కెట్ల నుంచి రూ. 350 కోట్లు వచ్చాయి. ఈ భారీ వసూళ్లతో 'ధురంధర్ 2' భారత సినీ చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సాధించిన నాలుగో చిత్రంగా నిలిచింది. ప్రస్తుతం ఈ జాబితాలో అమీర్ ఖాన్ 'దంగల్' (రూ. 2,070 కోట్లు) అగ్రస్థానంలో ఉండగా, ప్రభాస్ నటించిన 'బాహుబలి 2' (రూ. 1,788 కోట్లు), అల్లు అర్జున్ 'పుష్ప 2' (రూ. 1,742 కోట్లు) వరుసగా రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి.ఆదిత్య ధర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో రణవీర్ సింగ్ అండర్ కవర్ ఏజెంట్‌గా నటించారు. పాకిస్థాన్‌లోని అండర్ వరల్డ్‌లోకి ప్రవేశించి 26/11 దాడులకు ప్రతీకారం తీర్చుకునే భారత గూఢచారి కథ ఇది. సంజయ్ దత్, ఆర్.మాధవన్, అర్జున్ రాంపాల్ కీలక పాత్రల్లో నటించారు. రాబోయే రోజుల్లో పెద్ద హిందీ సినిమాలేవీ లేకపోవడంతో, 'ధురంధర్ 2' వసూళ్ల పరంపర మరికొంత కాలం కొనసాగే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.



## ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలి










**గ్రామసభలను సమర్థవంతంగా నిర్వహించాలి.**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**మన దునియా,ములుగు జిల్లా: మార్చి 30**

99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2వ తేదీన అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించేందుకు సమగ్ర ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామసభల నిర్వహణపై జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామసభలను సమర్థవంతంగా నిర్వహించి, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పురోగతిని, రైతు భరోసా, రైతు బీమా, రైతు రుణమాఫీ, సాయిల్ హెల్త్ కార్డ్, వ్యవసాయ తదితర ప్రభుత్వ పథకాల గురించి, ప్రజలకు వివరించాలని అన్నారు.గ్రామసభల్లో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల వివరాలను పారదర్శకంగా ప్రదర్శించాలని అధికారులకు సూచించారు. గ్రామ సభలు నిర్వహణకు ముందస్తుగానే షెడ్యూల్ తయారు చేసి పంచాయతి కార్యదర్శులకు సమాచారం ఇవ్వాలని స్పష్టం చేశారు. నిర్దేశించిన ప్రాంతంలో గ్రామసభలు నిర్వహణతో పాటు గ్రామంలో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాభితా చదివి పినిపించాలని ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీలో జరిగే సభకు అగ్రికల్చర్, ఎడ్యుకేషన్, హౌసింగ్, ఇరిగేషన్, విద్యుత్ శాఖ అధికారులు, తహశీల్దార్, ఎంపి డి ఓ లు తప్పనిసరిగా గ్రామ సభలకు హాజరు కావాలని స్పష్టం చేశారు. గ్రామ సభకు వచ్చే ప్రజలకు ఇబ్బంది కలగకుండా టెంట్లు, కుర్చీలు, తాగునీరు ఇతర మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకునే వారి కోసం గ్రామ సభలో ప్రత్యేకంగా దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి వారి నుంచి దరఖాస్తులను స్వీకరించాలని సూచించారు. ఈ సమావేశం లో ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు, ఎం పి డి ఓ లు, ఎంపి ఓ లు, తదితరులు పాల్గొన్నారు.



## హనీ రోజ్‌కు చేదు అనుభవం

తెలుగు, మలయాళ చిత్రాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ హనీ రోజ్‌కు కేరళలో అనూహ్యమైన రీతిలో ఒక చేదు అనుభవం ఎదురైంది. అభిమానుల అత్యుత్సాహం శృతిమించడంతో ఆమె తీవ్ర అసౌకర్యానికి లోనయ్యారు. కేరళలోని ఒక నూతన షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా వెళ్లిన సందర్భంలో ఈ ఘటన చోటుచేసుకుంది.హనీ రోజ్‌ను చూడటానికి వేల సంఖ్యలో అభిమానులు మాల్ వద్దకు చేరుకున్నారు. ప్రారంభంలో పరిస్థితి సజావుగానే ఉన్నప్పటికీ, ఆమె లోపలికి వెళుతున్న సమయంలో ఒక్కసారిగా జనం సెల్ఫీల కోసం ఎగబడ్డారు. ఈ క్రమంలో కొందరు వ్యక్తులు అభిమానం ముసుగులో హద్దులు దాటారు. సెల్ఫీ తీసుకునే నెపంతో ఆమెకు అత్యంత దగ్గరగా రావడమే కాకుండా, ఏకంగా ఆమె నడుమును తాకుతూ అసభ్యంగా ప్రవర్తించారు. అనూహ్యంగా ఎదురైన ఈ పరిణామంతో హనీ రోజ్ ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. తనను ఇబ్బంది పెడుతున్నారని గ్రహించిన ఆమె, వెంటనే ఆ వ్యక్తుల నుంచి దూరంగా జరిగి అక్కడి నుంచి నిష్క్రమించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీనిపై నెటిజన్లు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. తారల పట్ల గౌరవం ఉండాలి కానీ, ఇలాంటి వికృత చేష్టలు సరికాదు అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com